పాపన్నగౌడ్ పోరాటం స్ఫూర్తి దాయకం

పరిగి, ఆగస్టు 18 : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి సందర్భంగా ఆదివారం పరిగిలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి పాపన్నగౌడ్ పాటుపడ్డారని కొనియాడారు. మొఘలులతో గెరిల్లా యుద్ధం చేసి గోల్కొండ కోటను ఏలిన మొదటి బహుజన చక్రవర్తి పాపన్నగౌడ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జె.ఆనంద్‌గౌడ్, బి.వెంకటయ్యగౌడ్, ఆనంద్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, మిట్టకోడూర్ వెంకటేష్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్, ప్రదీప్‌గౌడ్, బిచ్చయ్యగౌడ్, గోవర్ధన్‌గౌడ్, ప్రభాకర్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

బొంరాస్‌పేట: మండలంలోని తుంకిమెట్లలో పాపన్నగౌడ్ విగ్రహానికి మాజీ వైస్ ఎంపీపీ శ్రావణ్‌గౌడ్, బీజేపీ నాయకులు బాబయ్యనాయుడు, నర్సింహులు, నాగేందర్‌రావు, శ్రీనివాస్, జనార్ధన్, మండల గౌడ సంఘం అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, వెంకటయ్యగౌడ్ తదితరులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పాపన్నగౌడ్ గొప్ప చరిత్రకారుడని ఆయన పోరాటాలు ఎంతో స్ఫూర్తిదాయకమని నాయకులు కొనియాడారు.

కులకచర్ల: కులకచర్ల మండల గౌడ్ సంఘం అధ్యక్షుడు మాలె కృష్ణయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రాములుగౌడ్ ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు అనుసరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు చంద్రలింగం, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌నాయక్, వివిధ పార్టీల నాయ కులు హరికృష్ణ, వెంకటయ్యగౌడ్, పీరంపల్లి రాజు, రాఘవేందర్‌గౌడ్, తుప్పలి వెంకటేశ్, రాం చంద్రయ్య, బాల్‌రాజ్, కృష్ణయ్య, శ్రీశైలం, గౌడ సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

పరిగి: పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

బొంరాస్‌పేటం మండలం తుంకిమెట్లలో..

కులకచర్ల మండల కేంద్రంలో..

బంట్వారం మండల కేంద్రంలో..

వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తాలో..

బంట్వారం: పాపన్నగౌడ్ ధీరత్వం మరువలేనిదని మండల గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తిని నేటి యువత అలవర్చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ మండల అధ్యక్షుడు మహేష్, గ్రామస్తులు జగదీశ్వర్‌గౌడ్, సిద్దిరాములు, ఖాజా పాషా, శ్రీకాంత్, యాదగిరి, రాందాస్, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్: వికారాబాద్ ఎన్టీఆర్ చౌరస్తాలో పాపన్నగౌడ్ చిత్రపటానికి గౌడ్ల సంఘం సభ్యులు, కులస్థులు పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం వికారాబాద్ పట్టణంలోని సాయిరామ్ దవాఖాన వద్ద గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్‌గౌడ్ సమావేశం నిర్వహించారు. పాపన్నగౌడ్ చేసిన పనులను గుర్తు చేసుకున్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో పాపన్నగౌడ్ విగ్రహ ఆవిష్కరణ కోసం ప్రభుత్వం స్థలం కేటాయించాలని, అదేవిధంగా వివిధ బీసీ కుల సంఘాల మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు కూడా స్థలాలను కేటాయించాలన్నారు. అందుకు అనుకూలంగా ఉన్న వికారాబాద్ ఎస్పీ ఆఫీస్‌లైన్‌లో స్థలం కేటాయిస్తే అన్ని వర్గాల వారు హర్షం వ్యక్తం చేస్తారని అక్కడికి వచ్చిన బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఉపేందర్‌కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్ నాగేందర్ గౌడ్, గౌడ్ల సంఘం నాయకులు వెంకటయ్య గౌడ్ , బంధప్ప గౌడ్, అనంతరములు గౌడ్, రాములు గౌడ్, మల్కన గౌడ్, బాబు గౌడ్, బుచ్చిబాబు గౌడ్, సత్యనారాయణ గౌడ్ , రాజశేఖర్ గౌడ్, పలువురు గౌడ సోదరులు సంఘాల నేతలు పాల్గొన్నారు.


వికారాబాద్, ఆగస్టు 18 : వికారాబాద్ పట్టణంలోని ఓంశాంతి భవన్‌లో ఆదివారం బ్రహ్మకుమారీలు మధు అక్కయ్య ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌తో పాటు నాయకులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ సంఘాల బలోపేతానికి కృషి


సమావేశంలో మాట్లాడుతున్న ముదిరాజ్ సంఘం యువజన నేత లొంక నర్సింహులు

పెద్దేముల్, ఆగస్టు18: ముదిరాజ్ సంఘాల బలోపేతానికి కృషి చేస్తామని వికారాబాద్ జిల్లా ముదిరాజ్ సంఘం యువజన అధ్యక్షుడు లొంక నర్సింహులు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని శంభులింగేశ్వర ఆలయంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఖానాపూర్ మల్లేశం ఆధ్వర్యంలో మండల ముదిరాజుల సమావేశం జరిగింది. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి, పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు మండల పరిధిలోని ఖాంజాపూర్ గేటు సమీపంలో ముదిరాజు సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పది గుంటల భూమిని కేటాయించారని, త్వరలో భవన నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అందుకు ప్రతి ముదిరాజ్ కుటుంబం నుంచి విరాళాలు స్వచ్ఛందంగా సేకరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అదే విధంగా తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా ముదిరాజుల జనాభా సర్వేను కూడా చేపడుతామన్నారు. జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తాండూరు నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఉత్తం చంద్, మండల ముదిరాజు సంఘం యువజన అధ్యక్షుడు లొంక రాములు, పెద్దేముల్ గ్రామ మత్స్య సంఘం అధ్యక్షుడు బి.అనంతయ్య,సంఘ నాయకులు బాతుల వెంకటయ్య, ఆర్.వెంకటయ్య, మల్లేశం, నారాయణ,చంద్రప్ప, అనంతయ్య, మల్లప్ప, ఇందూరు చంద్రశేఖర్, వెంకటేశ్, పసుల యాదప్ప, వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

పరిగి, ఆగస్టు 18: పరిగి మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఆదివారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తన నివాసంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరశురాంరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్య క్ష డు ఎర్రగడ్డపల్లి కృష్ణ, కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు వెంకట్‌రాములు, మల్లేశ్ యాదవ్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ రుణమాఫీ

విలేకరులతో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ మొగులయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి

కులకచర్ల, ఆగస్టు 18: అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమాఫీ వర్తిస్తుందని కులకచర్ల పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి అన్నారు. ఆదివారం కులకచర్ల పీఏసీఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రుణమాఫీ కాలేదని రైతులు బాధపడవద్దన్నారు. మండల వ్యవసాయాధి కారి కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు మూడు విడతల్లో రుణమాఫీ జరిగిందని మిగతా అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణమఫీ వసుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపాల్ నాయక్, వెంకటేశ్, రాంచంద్రయ్య, వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి సహకారమందిస్తాం

కులకచర్ల, ఆగస్టు 18 : కులకచర్ల గ్రామంలో నిర్మిస్తున్న శివాలయ నిర్మాణా నికి తమ వంతు సహకారాన్ని అంది స్తామని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సేరి రాంరెడ్డి, రైతు బంధు కమిటీ మండల అధ్యక్షుడు పీరంపల్లి రాజు అన్నారు. ఆదివారం కులకచర్ల మండల కేంద్రంలో శివా లయ నిర్మాణ కమిటీ సభ్యులు వారిని సన్మానించారు.

వాయనాడ్ వరద బాధితులకు విరాళం

ధారూరు, ఆగస్టు 18: కేరళ రాష్ట్రం వాయనాడ్‌లో వరద బాధితులకు రూ. 66వేలు విరాళం అందించినట్లు ధారూరు ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. దాతలు అందించిన ఈ మొత్తాన్ని కేరళ ముఖ్యమంత్రి సహాయనిధికి పంపించినట్లు వారు తెలిపారు.ఈ సందర్భంగా విరాళాలు అందించిన దాతలకు ధారూరు ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్సీ కోదండరాంకు శుభాకాంక్షలు..



బొంరాస్‌పేట, ఆగస్టు18 : గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమితులై ప్రమాణస్వీకారం చేసిన తెలంగాణ ఉద్యమ నాయకుడు ఆచార్య కోదండరాంను ఆదివారం తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, నాయకులు బాకారం చంద్రశేఖర్, గోపాల్, సోమశేఖర్, మదన్‌రెడ్డి, వెంకట్‌రాములు, హరిశ్చందర్ తదితరులు కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సమాజానికి, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ బలహీన వర్గాల అభ్యున్నతికి, నీళ్లు, నిధులు, నియామకాల కోసం, విద్యా వైద్య రంగాల అభివృద్ధికి కోదండరాం తనవంతు కృషి చేయాలని వారు కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★కలింనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326218

FARM PLOTS SALE
★యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ప్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో & బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో, స్పాట్ రిజి॥ 7780483434.
NT-332574

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బీరువా మీదపడి కూలి మృతి

హయత్‌నగర్, ఆగస్టు 18: బీరువా మీదపడి ఓ కూలి మృతి చెందాడు. ఈ సంఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకున్నది. ఇన్స్పెక్టర్ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం...అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పసుమాముల గ్రామంలోని బీబీఆర్ కాలనీకి చెందిన దండుగుల ఎల్లస్వామి(50), కుటుంబ సభ్యులతో కలిసి నివాసముంటున్నారు. పసుమాముల లోని సాయిరెడ్డి కాలనీలో రమేశ్‌కు చెందిన ఇంట్లో శుభ్రం చేస్తుండగా ప్రమాదవశాత్తు బీరువా ఎల్లస్వామిపై పడి.. తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రియురాలి మోజులోపడి.. ఆభరణాలు మాయం

- పనిచేస్తున్న సంస్థకే కన్నం వేసి జల్సాలు
- ఆడిట్‌లో బయటపడిన దొంగతనం
- నిందితుడు అరెస్టు.. 3 తులాల బంగారం ..8 తులాల డైమండ్ నెక్లెస్ స్వాధీనం

స్వాధీనం చేసుకున్న ఆభరణాలు, నిందితుడితో పోలీసులు

హిమాయత్‌నగర్, ఆగస్టు18: ప్రియురాలి మోజులో పడి.. ఎంతో నమ్మకంగా పనిచేస్తున్న సంస్థకే కన్నంవేసి పోలీసులకు దొరికాడు. ఈ సంఘటన నారాయణగూడ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. ఆదివారం పీఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, డీఐ నాగార్జున, డీఎస్సై వెంకటేశ్‌తో కలిసి సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్ వివరాలను వెల్లడించారు. చందానగర్‌లో నివాసం ఉండే మర్రిసాయి లక్ష్మణ్ గత 8 ఏండ్లుగా బషీర్‌బాగ్‌లోని శ్రీ సిద్ధి వినాయక్ జ్యువెలర్స్ అండ్ ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో స్టాక్ ఇన్‌చార్జిగా పనిచేస్తున్నాడు. అయితే జ్యువెలర్స్ యజమానికి సమాచారం ఇవ్వకుండా రెండు నెలలుగా విధులకు రావడం లేదు. అలాగే ఫోన్ చేసినా ఎత్తడంలేదు. ఈ క్రమంలో దుకాణంలో ఆడిట్ నిర్వహించగా అందులో 28 తులాల బంగారం మాయమైనట్టు గుర్తించి.. నిర్వాహకుడు అక్షయ్ అగర్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టి లక్ష్మణ్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా.. 28 తులాల బంగారంతోపాటు 8 తులాల డైమండ్ నెక్లెస్‌ను దొంగిలించినట్లు ఒప్పుకున్నాడు. దొంగిలించిన బంగారంలోని కొన్నింటిని సికింద్రాబాద్‌లోని ఓ నగల దుకాణంలో విక్రయించగా.. అశోక్‌నగర్‌లోని మన్నపురం ఫైనాన్స్‌లో డైమండ్ నెక్లెస్‌ను తాకట్టు పెట్టాడు. విక్రయించగా వచ్చిన డబ్బుతో ప్రియురాలితో కలసి పలు ఆలయాలు సందర్శించి, విహారయాత్రలు చేయడంతో పాటు జల్సా లు చేశాడు. నిందితుడి నుంచి 3తులాల బం గారంతో పాటు మణప్పురం ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టిన 8 తులాల డైమండ్ నెక్లెస్‌ను స్వాధీ నం చేసుకున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

ధారూరు, ఆగస్టు 18: కరెంట్‌షాక్ తగిలి రైతు మృతి చెందిన ఘటన ధారూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆదివారం పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ధారూరు మండలం తిమ్మానగర్ గ్రామానికి చెందిన గుర్రం రవీందర్ (27) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగేంచేవాడు. ఆయనకు నాలుగు ఎకరాల వ్యవసాయ పొలం ఉండేది. మూడు సంవత్సరాల క్రితం బండ్లగూడకు చెందిన రాజేశ్‌రెడ్డికి ఎకరం పొలం అమ్మినాడు. రాజేశ్‌రెడ్డి కొన్న ఎకరం పొలంలో ఫామాస్ నిర్మించుకున్నాడని, ఆ ఫామాస్‌ను సూచుకుంటూ తన మూడు ఎకరాల పొలాన్ని సాగు చేసుకుంటున్నాడు. అయితే రవీందర్ శని వారం రాత్రి ఫామాస్‌కు వెళ్లి ఆదివారం ఉదయం వరకు రాలేదని, ఆయన బార్య గుర్రం రమ్య తన అన్న అయిన తెలుగు నర్సింహులు చెప్పగా, ఆయన వెళ్లి చూసే సరికి పొలంలో బర్రెల కొట్టం వద్ద పడి ప్రమాదవ శాత్తు మృతి చెందినట్లు గుర్తించాడు. శనివారం వర్షం పడడంతో బరదలో చెప్పులు వేసుకోకుండా బర్రెల కొట్టం వద్ద ఉన్న ఇనుప రాడును పట్టుకోవడంతో కరెంటు షాక్ తగిలి మృతి చెందాడని తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962

అర్ధరాత్రి పబ్బులపై దాడులు

- హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని 25 పబ్బుల్లో తనిఖీలు
- ఎక్సైజ్, టీజీన్యాబ్ సంయుక్తంగా సోదాలు
- 17 మంది అనుమానితుల వివరాల సేకరణ
- ఎక్సైజ్‌శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 18 (నమస్తే తెలంగాణ) : హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని 25 పబ్బుల్లో ఎక్సైజ్ సిబ్బంది 25 బృందాలుగా విడిపోయి శనివారం అర్ధరాత్రి సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో కొన్ని చోట్ల తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో సిబ్బంది కూడా పాల్గొని.. ఎక్కడికక్కడే డ్రగ్స్ కోసం తనిఖీలు చేపట్టారు. డ్రగ్స్ రహిత తెలంగాణలో భాగంగా ఈ ఆకస్మిక సోదాలు చేయించినట్లు ఎక్సైజ్‌శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి తెలిపారు. ఈ తనిఖీల్లో డ్రగ్స్ వినియోగదారులను గుర్తించేందుకు 12 ప్యానెల్ డ్రగ్స్ డిటెక్షన్ కిట్‌తో పరీక్షలు నిర్వహించామని తెలిపారు. హైదరాబాద్‌లో 12 పబ్స్, రంగారెడ్డిలో 13 బార్లు, పబ్స్‌పై 25 బృందాలతో శనివారం రాత్రి 10 నుంచి రాత్రి ఒంటిగంట వరకు తనిఖీలు నిర్వహించామన్నారు. ప్రతి బార్‌లో డ్రగ్స్ డిటెక్షన్ కిట్లతో పరీక్షలు నిర్వహించామన్నారు. హైదరాబాద్‌లోని ఫైనాన్స్ డిస్ట్రిక్ట్‌లోని రీజం బార్‌లో టీజీ న్యాబ్ సభ్యులతో కలిసి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది 17మందిపై డ్రగ్స్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. డ్రగ్స్ వినియోగంపై ప్రతి వారంలో ఎప్పుడైనా, బార్, పబ్బు ఏదైనా ఇక నుంచి ఆకస్మికంగా దాడులు నిర్వహిస్తామని కమలాసన్‌రెడ్డి పేర్కొన్నారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ కమిషనర్ ఖురేషి, అసిస్టెంట్ కమిషనర్లు ఆర్.కిషన్, అనిల్ కుమార్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ భాస్కర్ పర్యవేక్షణలో డీఎస్పీలు తులా శ్రీనివాస రావు, తిరుపతి యాదవ్, రంగారెడ్డి హైదరాబాద్ ఏఈఎస్ జీవన్ కిరణ్‌తోపాటు అన్ని ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల సీఐలు, సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం దాడుల్లో 17 మంది అనుమానితుల వివరాలు సేకరించినట్లు కమలాసన్‌రెడ్డి వివరించారు.